క్లుప్తంగా

గుర్తు తెలియని వాహనం ఢీకొని మహిళ మృతి



సంఘటనా స్థలంలో పడి ఉన్న మహిళ మృతదేహం

కంభం: గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒక మహిళ మృతి చెందగా మరొక వ్యక్తికి తీవ్రగాయాలైన సంఘటన బుధవారం రాత్రి కంభం-జంగంగుంట్ల మధ్యలోని హైవేరోడ్డులో చోటు చేసుకుంది. మార్కాపురానికి చెందిన పల్లపాటి చెన్నకేశవులు అనే వ్యక్తి కంభం నుంచి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఓ యువకుడు తనను లిఫ్ట్ అడిగితే ఎక్కించుకున్నానని.. లింగారెడ్డి కళాశాల దాటిన తర్వాత గుర్తు తెలియని వాహనం ఢీకొట్టిందని తీవ్రంగా గాయపడి వైద్యశాలలో చికిత్స పొందుతున్న చెన్నకేశవులు తెలిపాడు. ప్రమాదం జరిగిన సంఘటనా స్థలంలో 40-45 సంవత్సరాల వయస్సు ఉన్న ఓ మహిళ మృతి చెంది పడి ఉంది. రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ప్రమాదం జరిగిందనుకుంటే సంఘటనా స్థలంలో ఒక్క ద్విచక్ర వాహనం మాత్రమే ఉంది. క్షతగాత్రుడు తాను యువకుడిని ఎక్కించుకొని వెళ్తుండగా ప్రమాదం జరిగిందని చెబుతున్నాడు. ఆ మహిళ నడుచుకుంటూ వెళ్తుందా లేదా వేరే ద్విచక్ర వాహనంపై వెళ్తుందా లేదా చెన్నకేశవులు వాహనం పైనే ఎక్కిందా అన్న కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. తీవ్రంగా గాయపడిన అతడిని ప్రభుత్వ వైద్యశాలలో ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం మార్కాపురం తరలించారు. మృతి చెందిన మహిళను కంభం ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లారు.

మత సామరస్యానికి ప్రతీక ఉరుసు

పెద్దారవీడు: కులమతాలకు అతీతంగా, మత సామరస్యానికి ప్రతీకంగా పెద్దారవీడులో శ్రీ నాగులమీరాస్వామి ఉరుసు మహోత్సవాలు మూడు రోజుల పాటు వైభవంగా నిర్వహిస్తారు. సంతానం లేని వారు, దయ్యాలు, భూతాలకు భయడేవారు, ఎంతకూ నయంకాని వ్యాధిగ్రస్తులు సైతం దర్గా చుట్టూ ప్రదక్షిణలు చేసి స్వామి వారిని దర్శించుకుని విన్నవించుకుంటే తమ కోర్కెలు నెరవేరుతాయనేది భక్తుల విశ్వాసం. దర్గాను రంగులు, విద్యుత్ దీపాలతో అలంకరించారు. గురువారం ఉరుసు సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తారని గ్రామస్తులు తెలిపారు. గురువారం గంధపూజ, శుక్రవారం జెండాలు, శనివారం కనుమ పండగ నిర్వహిస్తారు. గురువారం రాత్రి స్వామి వారి పూజా సామగ్రిని గుర్రంపై ఉంచి గ్రామోత్సవం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని గ్రామస్తులు పేర్కొన్నారు.

వైఎస్సార్ సీపీ నాయకుడి మృతి

దొనకొండ: ఇండ్లచెరువుకు చెందిన వైఎస్సార్ సీపీ బీసీ నాయకుడు గుమ్మా నాసరయ్య (58) అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతి చెందారు. ఆయనకు భార్య, నలుగురు కుమారులు, కుమార్తె ఉన్నారు. ఆయన భౌతిక దేహానికి వైఎస్సార్ సీపీ నేత మద్దిశెట్టి రవీంద్ర, ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి, నారపరెడ్డి నివాళులర్పించారు.

బడుగుల ఆశాజ్యోతి జగ్జీవన్‌రామ్





మార్కాపురం: జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కేపీ, జంకె వెంకటరెడ్డి



దర్శి: జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

మార్కాపురం: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబూ జగజ్జీవన్‌రామ్ అని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణాధ్యక్షులు షేక్ ఇస్మాయిల్, కార్పొరేషన్ డైరెక్టర్ కొండయ్య, జడ్పీటీసీ బాపన్‌రెడ్డి, పార్టీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

- వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి నివాసంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పంబి వెంకటరెడ్డి, గౌస్ మోహిద్దీన్, మందట్టి మహేశ్వరరెడ్డి, శివారెడ్డి, ఏజీపీ గాంధీరెడ్డి, న్యాయవాది వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- ఇందిరా ఇంజినీరింగ్ కళాశాలలో జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి కళాశాల చైర్మన్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి వెన్నా హనుమారెడ్డి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఉషా ఈశ్వరన్, హెచ్‌ఓడీలు రాజశేఖర్‌రెడ్డి, పుష్పలత, సత్యావాణి, సాయిబాబా, ఆదినారాయణరెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.
- బాలికోన్నత పాఠశాలలో హెచ్ఎం చంద్రశేఖర్‌రెడ్డి అధ్యక్షతన జగజ్జీవన్ రామ్ జయంతి నిర్వహించారు. ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్, ఎంఈఎఫ్, ఎంఎస్ఎఫ్, ఎంఎస్‌పీ అనుబంధ సంఘాల నాయకులైన ఆదిమూలపు ప్రకాశ్, సంజీవయ్య, కుమార్, పందీటి కాశీరావు, వేశపోగు సుదర్శన్, సర్పంచ్ రమేష్, రాజ్‌కమల్ పాల్గొన్నారు.

పొదిలి: స్థానిక ఏబీఎం పాఠశాల వద్ద జగజ్జీవన్ రామ్, డాక్టర్ అంబేడ్కర్ విగ్రహాలకు దళిత నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో గూడూరి వినోద్, కరాటపు అశోక్, బూదాల జాన్ ప్రకాశ్, కిన్నెర ప్రేమ్ కుమార్, బండి అశోక్, జి.కిశోర్, సురేష్, వేల్పుల దాసు, రాము, అనిల్, కళ్యాణ్, జడ్సన్ తదితరులు పాల్గొన్నారు.

దొనకొండ: దొనకొండలో బాబూ జగజ్జీవన్‌రామ్ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కొంగలేటి గ్రేస్‌కుమారి దేవానంద్ ఆధ్వర్యంలో వార్డు సభ్యులు, సిబ్బంది ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలు సర్పంచ్ కొనియాడారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. వార్డు సభ్యులు బొందల రాజు, భట్టు వెంకటేశ్వర్లు, శేఖర్, గురవయ్య పాల్గొన్నారు.

దర్శి: బాబూ జగ్జీవన్‌రామ్‌కు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ ఆదేశాల మేరకు నాయకులు బుధవారం నివాళులర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గాలిమోటి దేవప్రసాద్, ఎంపీపీ సుధా అచ్చయ్య, వైస్ ఎంపీపీ సోము దుర్గారెడ్డి, అచ్చారావు, కౌన్సిలర్ బాబూరావు, నాయకులు గోను నారాయణరెడ్డి, వెంకయ్య, ఎర్రయ్య పాల్గొన్నారు.

కొమరోలు: స్థానిక గ్రామ సచివాలయంలో బుధవారం బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైస్ ఎంపీపీ షేక్ మౌలాలీ.. బాబూ జగజ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎంపీటీసీ తిరుపతిరావు, గ్రామ సర్పంచ్‌లు దండు శశికళ, ప్రదీప్, వైస్ సర్పంచ్ రమణయ్య, వైఎస్సార్ సీపీ నాయకులు అలెగ్జాండర్, తిరుమలనాథ్ పాల్గొన్నారు.

పుల్లలచెరువు: స్థానిక బస్‌స్టాండ్ సెంటర్‌లో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఏఎంసీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల కన్వీనర్ రెంటపల్లి సుబ్బారెడ్డి, ఎంపీపీ లాజర్, జెడ్పీటీసీ వాగ్యానాయక్, సచివాలయాల మండల కన్వీనర్ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ రాములు, మండల ఉపాధ్యక్షుడు వెంకటయ్య, పురపాలకశాఖ మంత్రి పీఆర్వో బంకా శ్రీనివాసరావు, సర్పంచ్‌లు ఒబులేసు, కోటిరెడ్డి, రైతు సంఘ నాయకులు రఘు, పీడీసీఎస్ మాజీ డైరెక్టర్ సుబ్బారెడ్డి, రమణారెడ్డి, గాలిరెడ్డి, దేవదానం, లక్ష్మానాయక్, మూర్తెయ్య, సుందరరావు, వాసు పాల్గొన్నారు.

బేస్తవారిపేట: స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు దళిత బహుజన ఐక్య వేదిక ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి మాట్లాడుతు బాబూ జగ్జీవన్‌రామ్ అంటరానితనంపై అలుపెరగని పోరాటం చేశారని, భారతదేశంలో వ్యవసాయాన్ని ఆధునికీకరించడంలో, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నాడని కొనియాడారు. ఎంఈఓ జింకా వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ సభ్యుడు కుంపటి సురేష్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బూదాల ఆనంద్, యూటీఎఫ్ నాయకులు, దళిత సంఘ నాయకులు బి.అమృతరాజ్, పెరికే మహేష్‌బాబు, ఖలీల్, సద్దాం, ఖాజావలి, మీరా పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్: పట్టణంలోని దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్‌రావు జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత నాయకుడు బాబూరావు మాట్లాడుతూ జగ్జీవన్‌రావు భారత మాజీ ఉప ప్రధానిగా దేశానికి ఎనలేని సేవలను అందించారన్నారు. అటువంటి మహనీయుడిని స్మరించుకోవడం అదృష్టంగా భావించాలన్నారు.

తాళ్లూరు: బాబూ జగ్జీవన్‌రామ్ సేవలు మరువలేనివని వక్తలు అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డిలు మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే శాసన మండలి సభ్యుడిగా ఎన్నికై రికార్డు సృష్టించిన వ్యక్తి అని, పొలిటికల్ కింగ్ మేకర్‌గా రాజకీయాల్లో రాణించి అధికారం కోసం కాకుండా ప్రజా శ్రేయస్సు కోసం ధైర్యంగా అడుగేసిన మహోన్నత వ్యక్తిత్వం ఆయన సొంతమని గుర్తు చేశారు. ఎంపీడీఓ శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ ఎంఎస్‌పీ నాగార్జునరెడ్డి, ఎంఈఓ జి.సుబ్బయ్య, ఈఓఆర్డీ ప్రసన్నకుమార్, సర్పంచిలు మేకల చార్లేస్ సర్జన్, వలి, పీఏస్ శ్రీకాంత్‌రెడ్డి, జెసీఎస్ మండల కన్వీనర్ యాడిక శ్రీనివాసరెడ్డి, సొసైటీ చైర్మన్ శనివారపు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

కంభం: బాబూ జగజ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో స్థానిక కందులాపురం కూడలిలో బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎస్ఐ నాగమల్లేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ నాయకులు పానుగటి షాలెంరాజు ముఖ్య అతిథులుగా హాజరై జగజ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



పుల్లలచెరువులో..



బేస్తవారిపేట: జగజ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న ఎంపీపీ ఓసూరారెడ్డి

మా నమ్మకం నువ్వే జగన్

● జగనన్నసే మా భవిష్యత్తు వాల్‌పోస్టర్లు, వీడియో ఆవిష్కరించిన ఎమ్మెల్యే కేపీ



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

మార్కాపురం: రాష్ట్రం సుభిక్షంగా, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండేందుకు మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని, జగనన్నపైనే రాష్ట్ర ప్రజల భవిష్యత్తు ఆధారపడి ఉందని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో జగనన్నే మా భవిష్యత్తు వాల్‌పోస్టర్లు, వీడియోలు ఆవిష్కరించిన అనంతరం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 7 నుంచి 20వ తేదీ వరకు గ్రామాలు పట్టణాల్లో వైఎస్సార్ సీపీ ప్రజా ప్రతినిధులు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మెన్లు, కోఆప్షన్ సభ్యులు, కౌన్సిలర్లు, గ్రామ వార్డు అధ్యక్షులు, వలంటీర్లు, గృహసారథులు, కన్వీనర్లు ప్రతి ఇంటికీ వెళ్లాలని సూచించారు. జగనన్న పాలనపై అభిప్రాయాలు తీసుకుని, వారి అనుమతితో ఇంటికి స్టిక్కర్లు అంటించాలని చెప్పారు. సమావేశంలో పార్టీ పట్టణాధ్యక్షులు మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, జెడ్పీటీసీ నారు బాపన్‌రెడ్డి, పి.చెంచిరెడ్డి, కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల కొండయ్య, కౌన్సిలర్లు బుశెట్టి నాగేశ్వరరావు, కశెట్టి నగేష్, ముంగమూరి శ్రీనివాసులు, ఉత్తమ్ కుమార్, ముత్తారెడ్డి వెంకటరెడ్డి, కరీం బాషా, బాబి, పెద్ద మల్లయ్య, పార్టీ ప్రధాన కార్యదర్శి పత్తి రవిచంద్ర, సవ్వాని వెంకటేశ్వర్లు, శ్రీనివాసరెడ్డి, కోలగట్ల శివారెడ్డి, ఎల్లకర రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు గృహసారథులతో సమావేశం

కొమరోలు: పట్టణంలోని గజ్జలకొండ పెద్దసుబ్బయ్య రైస్‌మిల్లులో గురువారం గృహసారథులు, గ్రామ వలంటీర్లకు సచివాలయ కన్వీనర్లతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల నాయకులు తెలిపారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా గిద్దలూరు నియోజకవర్గ శాసన సభ్యులు అన్నా వెంకట రాంబాబు హాజరవుతారని, సమావేశం మధ్యాహ్నం 3 గంటలకు జరుగుతుందని, ప్రతి ఒక్కరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు.

దివ్యాంగులకు చేయూతనిస్తాం



దివ్యాంగుల శిబిరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ

మార్కాపురం: దివ్యాంగుల సంక్షేమానికి తన వంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. బుధవారం వైఎస్సార్ సీపీ దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు డి.గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత కృత్రిమ అవయవాల మెజర్మెంట్ క్యాంప్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దివ్యాంగుల సంక్షేమ కార్యక్రమాల అమలుకు కృషి చేస్తామన్నారు. శిబిరాన్ని ఏర్పాటు చేసిన గోపాల్‌రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి దాదాపు వంద మందికి పైగా దివ్యాంగులు హాజరయ్యారని, కృత్రిమ అవయవాలను త్వరలో అందజేస్తామన్నారు. వీర్కో ఫౌండేషన్ ప్రతినిధి ప్రవీణ ఆధ్వర్యంలో వైద్య బృందం దివ్యాంగుల కొలతలు తీశారు. క్యాంప్‌కు వచ్చిన వారందరికి ఎమ్మెల్యే సోదరుడు కృష్ణమోహన్‌రెడ్డి భోజన వసతి కల్పించారు. కార్యక్రమంలో దివ్యాంగుల విభాగం నాయకులు ఎస్‌వీ రమణారెడ్డి, ఎల్ శేఖర్, డి.ఆంజనేయులు, వి.నరసింహరావు, ఎస్.బాలచంద్రుడు, జి కరుణయ్య, బి.వెంకటరెడ్డి, రెహమాన్, వెంకట్రామయ్య, సురేంద్ర, కౌన్సిలర్లు సిరాజ్, కొత్త కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

వేసవిలో పట్టణానికి వచ్చే ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు ఇండ్లా ఫౌండేషన్ చైర్మన్, వైఎస్సార్ సీపీ నాయకులు ఇండ్లా రవికుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో దోర్నాల సెంటర్‌లో ఏర్పాటు చేసిన మంచి నీటి చలివేంద్రాన్ని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్ ఇస్మాయిల్, కౌన్సిలర్లతోపాటు గుంటక చెన్నారెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

● ఆసరా చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే కేపీ



డ్వాక్రా మహిళలకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

మార్కాపురం టౌన్: రాష్ట్రంలో అక్కచెల్లెమ్మల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని డ్వాక్రా బజారులో మార్కాపురం మండలంలోని 825 స్వయం సహాయక సంఘాలకు 3వ విడత వైఎస్సార్ ఆసరా పథకం కింద మంజూరైన రూ.5,25,81,818 చెక్కును ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. పొదుపు సంఘాల రుణాలను 4 విడతల్లో మాఫీ చేస్తానని జగనన్న ఇచ్చిన హామీ మేరకు ఇప్పటికి 3 విడతలుగా నగదు విడుదల చేశారని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో పథకాలు పొందాలంటే ఎన్నో ప్రయాసలు పడాల్సి వచ్చేదన్నారు. ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేకుండా అర్హులందరికీ పథకాలు అందిస్తున్న విషయాన్ని గమనించాలని మహిళలను కోరారు. అనంతరం కేక్ కట్ చేశారు. పొదుపు సంఘాల మహిళలు కొనుగోలు చేసిన 7 పాట్లేళ్ల యూనిట్లను ప్రారంభించారు. పిండి, కారం, రవ్వ తయారీ మిషన్లను ఎమ్మెల్యే చేతులమీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పోరెడ్డి అరుణచెంచిరెడ్డి, జెడ్పీటీసీ నారు బాపన్‌రెడ్డి, ఎంపీడీఓ నరసింహులు, మండల సమాఖ్య అధ్యక్షురాలు జయమ్మ, సచివాలయ కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ కొండయ్య, ఎంపీటీసీలు శ్రీనివాసులరెడ్డి, వీరయ్య, వేమారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్‌రఫీ, ఏపీఓ రమేష్, సీసీ మనోకుమారి, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్పస్వామి జన్మదినం

మార్కాపురం: అయ్యప్పస్వామి జన్మ నక్షత్రం సందర్భంగా పట్టణంలోని పాత బస్టాండ్‌లో ఉన్న అయ్యప్ప స్వామి ఆలయంలో అభిషేకాలు, పూజలు జరిగాయి. ఉదయం 6 గంటలకు గణపతి హోమం, అభిషేకాలు, పూజలను అర్చకులు రాఘవశర్మ నిర్వహించారు. ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ దంపతులు ప్రత్యేక పూజల అనంతరం అన్నప్రసాదం పంపిణీ చేశారు.

పిడుగుపాటుకు చెట్టు దగ్ధం

కొమరోలు: పిడుగుపాటుకు చెట్టు దగ్ధమైంది. ఈ సంఘటన మండలంలోని చింతలపల్లె సమీపంలో బుధవారం జరిగింది. వాతావరణంలో ఒక్కసారిగా మార్పులు వచ్చి బుధవారం మధ్యాహ్నం ఉరుములు, మెరుపులతో కూడిన కొద్దిపాటి వర్షం పడటంతో పాటు పిడుగుపడింది. పిడుగు తాటిచెట్టుపై పడటంతో మంటలు వ్యాపించి చెట్టు పూర్తిగా కాలిపోయింది. పొలాల్లో ఉండే కూలీలు చెట్టు కాలిపోవడం గమనించి భయభ్రాంతులకు గురయ్యారు. అదృష్టవశాత్తు ఎవరికీ ఎటువంటి హాని సంభవించలేదు.

బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం





మంత్రి సురేష్, ఎమ్మెల్యే కేపీకి ఆహ్వాన పత్రిక ఇస్తున్న కమిటీ సభ్యులు

మార్కాపురం టౌన్: మార్కాపురంలో భూదేవి, శ్రీదేవి సమేత శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 5 నుంచి 23వ తేదీ వరకు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ నెల 6వ తేదీ అర్ధరాత్రి దాటిన తరువాత(తెల్లవారితే శుక్రవారం) స్వామి వారి కళ్యాణోత్సవానికి హాజరుకావాలని పురపాలక శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డికి ఆలయ కమిటీ చైర్మన్ పి.కేశవరావు, ఈఓ జి.శ్రీనివాసరెడ్డి ఆహ్వాన పత్రికలు అందించారు. బ్రహ్మాండ నాయకుని బ్రహ్మోత్సవాల్లో కుటుంబ సమేతంగా పాల్గొనాలని కోరారు. ఈ నెల 15న రథోత్సవం నిర్వహిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు పి.కాశీసురేష్‌బాబు, నాలి కొండయ్య, తిరుపతయ్య, బోడుచర్ల సుజాత, భూదేవి, మల్లిశ్వరి, శ్రావణి, మహాలక్ష్మి, ప్రధాన అర్చకుడు అప్పన్నాచార్యులు పాల్గొన్నారు.

సంక్షేమ లబ్ధిని తెలియజేయాలి



పుల్లలచెరువు: కన్వీనర్లకు కిట్లు అందజేస్తున్న నాయకులు

తాళ్లూరు: రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిని ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలని ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి కోరారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బుధవారం మండల జేసీఎస్ కన్వీనర్ యాడిక శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీ విజయానికి గ్రామ స్థాయి నుంచి నాయకులు, కార్యకర్తలు కృషి చెయ్యాలని పిలుపు నిచ్చారు. జేసీఎస్ కన్వీనర్ యాడిక శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రతి సచివాలయం పరిధిలో ఈ నెల 7 నుంచి 14 వరకు సచివాలయ కర్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు సమష్టిగా పని చేయాలన్నారు. అందరూ సమష్టిగా ఇంటికి వెళ్లి «జగనన్నే మా భవిష్యత్» కిట్లు పంపిణీ చెయ్యాలని చెప్పారు. జగనన్న నువ్వే మా నమ్మకం స్టిక్కర్లు గోడలకు అంటించాలని చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించాలని సూచించారు. వైస్ ఎంపీపీ ఎంఎస్‌పీ నాగార్జునరెడ్డి, సొసైటీ చైర్మన్ శనివారపు శ్రీనివాసరెడ్డి, సర్పంచిలు మేకల చార్లేస్ సర్జన్, వలి, పీఏస్ శ్రీకాంత్‌రెడ్డి, మాజీ సర్పంచి, సచివాలయ కన్వీనర్లు ఎస్.హనుమంతరావు, పులి వికాస్, కొర్రపాటి విష్ణు, పూర్ణ, పీఎంసీ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

పుల్లలచెరువు: రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 7న ప్రారంభం కానున్న జగనన్నే మన భవిష్యత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏఎంసీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ రెంటపల్లి సుబ్బారెడ్డిలు పిలుపు నిచ్చారు. బుధవారం పుల్లలచెరువులో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలోనూ అమలు చేయని సంక్షేమ పథకాలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేస్తున్నారని కొనియాడారు. నవరత్నాల ద్వారా ఇంటింటికీ లక్షలాది రూపాయల ఆర్థిక లబ్ధి చేకూరిందన్నారు. జగనన్న తోనే రాష్ట్రానికి మరింత భవిష్యత్ ఉంటుందని ప్రజలకు తెలియజేయాలన్నారు. ఆయా సచివాలయాల కన్వీనర్లు, గృహసారథులు, నాయకులు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు వివరించి ప్రజల అవసరాలు తెలుసుకోవాలన్నారు. ఈ నెల 7వ తేదీన ప్రారంభించి 20వ తేదీ లోపు పూర్తి చేయాలన్నారు. అనంతరం సచివాలయ కన్వీనర్లకు ప్రచార సామగ్రి అందజేశారు. ఎంపీపీ లాజర్, జెడ్పీటీసీ వాగ్యానాయక్, సచివాలయ కన్వీనర్ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు రాములు, వెంకటయ్య పాల్గొన్నారు.

